క్లుప్తంగా

పవర్‌లూమ్ కార్మికులకు ఇళ్లు నిర్మించి ఇవ్వాలి

నల్లగొండ టౌన్: పవర్‌లూమ్ కార్మికులకు ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇళ్లు నిర్మించి పంపిణీ చేయాలని, వర్కర్ టూ ఓనర్ పథకాన్ని రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయాలని పవర్‌లూమ్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి దండెపల్లి సత్తయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం నల్లగొండలోని ఆ సంఘం కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గంజి నాగరాజు, యోగానందం, సూరేపల్లి భద్రయ్య, ఆంజనేయులు, షేక్ జానీ, సురేష్, చంద్రయ్య, వెంకన్న, భిక్షపతి పాల్గొన్నారు.

సొంతగూటికి నల్లగొండ వైస్ ఎంపీపీ



మంత్రి కోమటిరెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరుతున్న వైస్ ఎంపీపీ

నల్లగొండ రూరల్ : నల్లగొండ మండల వైస్ ఎంపీపీ జిల్లపల్లి పరమేశ్ శనివారం మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సమక్షంలో హైదరాబాద్‌లో తిరిగి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో చేరిన ఆయన మళ్లీ తిరిగి సొంతగూటికి చేరారు. ఆయనకు మంత్రి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

ఎంజీయూ క్యాలెండర్ ఆవిష్కరణ

నల్లగొండ రూరల్ : మహాత్మాగాంధీ యూనివర్సిటీ 2024 క్యాలెండర్‌ను శనివారం యూనివర్సిటీ వీసీ గోపాల్‌రెడ్డి తన కార్యాయలయంలో ఆవిష్కరించారు. నూతన విద్యాసంవత్సరంలో విద్యార్థులకు దగ్గరవుతూ మెరుగైన ఫలితాలు సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ అల్వాల రవి, ఆడిట్ సెల్ డైరెక్టర్ అంజి రెడ్డి, కామర్స్ ప్రిన్స్‌పాల్ రవి తదితరులు పాల్గొన్నారు.

మంత్రి సహకారంతో అలుగును నిర్మిస్తాం

కనగల్ : మండలం పరిధిలోని జి. యడవల్లి కొత్త చెరువు అలగు పూర్తిగా దెబ్బతిని ధ్వంసం కావడంతో శనివారం కాంగ్రెస్ పార్టీ కనగల్ మండలాధ్యక్షుడు గడ్డం అనూప్‌రెడ్డి స్థానిక రైతులతో కలిసి పరిశీలించి మాట్లాడారు. ఈ విసషయం మంత్రి కోమటిరెడ్డి దృష్టికి కతీసుకోయి కొత్త అలుగు నిర్మాణం చేపడుతామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు శంకర్, ఉపసర్పంచ్ రామకృష్ణ, శివదుర్గ ఫౌండేషన్ చైర్మన్ వెంకటేశం, విజయ్‌కుమార్, నరేష్ పాల్గొన్నారు.

దేవాలయ నిర్మాణానికి రూ.2 లక్షలు విరాళం

శాలిగౌరారం : మండలంలోని వంగమర్తి గ్రామంలో ఆంజనేయ స్వామి దేవాలయ నిర్మాణానికి ఇటుకలపహాడ్ గ్రామానికి చెందిన చైత్ర ఫౌండేషన్ చైర్మన్ యంగలి రామకృష్ణ శనివారం రూ. 2 లక్షల విరాళాన్ని అందజేశారు. ఈ సందర్భంగా విరాళానికి సంబంధించిన చెక్కును వంగమర్తి సర్పంచ్ నికోల్‌రెడ్డి ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా రామకృష్ణను ఆలయ నిర్మాణ కమిటీ ప్రతినిధులు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బాసాని నాగయ్య, వివిధ పార్టీల నాయకులు వీరభద్రం, అంజయ్య, సైదులు, రమేశ్ తదిరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎస్ఎఫ్ఐ ఆవిర్భావ దినోత్సవం

నల్లగొండ టౌన్ : ఎస్ఎఫ్ఐ 54వ ఆవిర్భావ దినోత్సవాన్ని శనివారం నల్లగొండలోని బాలికల జూనియర్ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం రాష్ట్ర నాయకులు కావ్య, ఖమ్మంపాటి శంకర్ ఎస్ఎఫ్ఐ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. చదువుతూ పోరాడు, చదువుకై పోరాడు నినాదంతో శాస్త్రీయ విద్య, అందరికీ ఉపాధి అవకాశాల కోసం ఎస్ఎఫ్ఐ విద్యార్థుల పక్షాన నిలబడిపోరాడుతుందన్నారు. విద్యార్థులకు పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజు రియింబర్స్‌మెంట్, కాస్మోటిక్ చార్జీలను వెంటనే విడుదల చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సాయి, కల్పన, రాధిక, అంజలి, స్వాతి, కావ్య, మాధవి, దేవి పాల్గొన్నారు.

ఇన్‌స్పైర్‌కు సిద్ధంకండి

నల్లగొండ : జనవరిలో నిర్వహించే జిల్లా స్థాయి ఇన్‌స్పైర్ మనక్ అవార్డుల ప్రదర్శనకు విద్యార్థులు, హెచ్‌ఎంలు, గైడ్ టీచర్లు సిద్ధం కావాలని జిల్లా విద్యాశాఖ అధికారి బొల్లారం భిక్షపతి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 2022–23 విద్యా సంవత్సరానికి గాను జిల్లాలో ఎంపికైన 143 మంది విద్యార్థులు తమ ఎగ్జిబిట్ల ప్రదర్శన వీడియో, ఇతర వివరాలను ఇన్‌స్పైర్ మనక్ కాంపిటేషన్ యాప్‌లో జనవరి 1 నుంచి 18 వరకు అప్‌లోడ్ చేయాలని సూచించారు. పూర్తి వివరాలకు జిల్లా సైన్స్ అధికారి వనం లక్ష్మీపతి సెల్ : 9848578845 నంబర్‌ను సంప్రదించాలని కోరారు.

ప్రజలకు ఇబ్బందులు కలిగించొద్దు

● ఇన్‌చార్జ్ కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్

రామగిరి(నల్లగొండ) : ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని ఇన్‌చార్జ్ కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ అధికారులను ఆదేశించారు. శనివారం తిప్పర్తి మండలం గడ్డికొండారం, వెంకటాద్రిపాలెం గ్రామాల్లో నిర్వహించిన ప్రజాపాలన గ్రామ సభల్లో అభయహస్తం గ్యారంటీల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని ఆయన పరిశీలించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ ఆర్డీఓ రవి, తిప్పర్తి ఎంపీడీఓ మహేందర్‌రెడ్డి, ఎంపీఈఓ నర్సింహస్వామి పాల్గొన్నారు.



రామగిరి(నల్లగొండ) : వెంకటాద్రిపాలెంలో సమస్యలు తెలుసుకుంటున్న ఇన్‌చార్జ్ కలెక్టర్



చిట్యాల: పెద్దకాపర్తిలో మాట్లాడుతున్న నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

మూడో రోజు 6028 దరఖాస్తులు

నల్లగొండ టూటౌన్ : రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఆరు గ్యారంటీ పథకాల కోసం శనివారం నీలగిరి పట్టణంలోని వివిధ వార్డుల్లో నిర్వహించిన ప్రజాపాలన వార్డు సభల్లో 6,028 దరఖాస్తులను మున్సిపల్ అధికారులు స్వీకరించారు.

నకిరేకల్ : ప్రజల అభిప్రాయానికి అనుగుణంగా పాలించడమే ప్రభుత్వ లక్ష్యమని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. నకిరేకల్ మున్సిపాలిటీలోని 3,4,12,13 వార్డుల్లో, మండలంలోని మర్రూర్, చందుపట్లలో శనివారం నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమాల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్, మున్సిపల్ కమిషనర్ బాలాజీ, బీసీ ఫైనాన్స్ మాజీ చైర్మన్ పూజర్ల శంభయ్య, మాజీ ఎంపీపీ శ్రీనివాస్, పాల్గొన్నారు.

పకడ్బందీగా హామీలు అమలు

చిట్యాల : కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలన్నింటిని పకడ్బందీగా అమలు చేసి లబ్ధిదారులకు అందిస్తుందని నకిరేకల్ ఎమ్మెల్యే వీరేశం అన్నారు. చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామంలో అభయహస్తం ఆరు గ్యారంటీ స్కీంల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో శనివారం ఆయన పాల్గొన్నారు. స్థానిక జెడ్పీహెచ్ఎస్‌ను పరిశీలించారు. పాఠశాలకు సంబంధించి ప్రహరీ, వంటశాల, షెడ్డు నిర్మాణం, మూత్రశాల లేక విద్యార్థులు పడుతున్న ఇబ్బందులను ఆ స్కూల్ ఎస్ఎంసీ వైస్ చైర్మన్ నీలకంఠం నరేశ్ ఎమ్మెల్యేకు వివరించారు. దీంతో ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి త్వరలోనే సమస్యలను పరిష్కరిస్తానని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ లాజర్, గ్రామ సర్పంచ్ మర్రి జలందర్ రెడ్డి, ఎంపీటీసీ నీతా రమణారెడ్డి, గ్రామ ఉపసర్పంచ్ సత్యశ్రీ వెంకటేశం, ఏఎంసీ మాజీ చైర్మన్ వెంకటేశం, గ్రామ మాజీ సర్పంచ్ శిశుపాల్‌రెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ ఏదుళ్ల అజిత్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకోవాలి

నార్కట్‌పల్లి : ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా శనివారం మండలంలోని ఏపీ లింగోట,ం ఔరవాణి, పల్లెపహాడ్, శాపల్లి గ్రామాల్లో ప్రజా పాలన కార్యక్రమం నిర్వహించగా ఎమ్మెల్యే వీరేశం ఏపీ లింగోటంలో ఆయన పాల్గొని ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి వెంకటయ్య, ఎంపీడీఓ యాదగిరి, సర్పంచ్ శంకర్, ఎస్ఐ సైదబాబు, ఏఓ గిరిప్రసాద్, పశుపతి, ఉన్నారు.

సంక్షేమ పథకాలు అందేలా కృషి

కట్టంగూర్ : ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా శనివారం మండలంలోని ఈదులూరు, పిట్టంపల్లి, అయిటిపాముల గ్రామాల్లో అధికారులు గ్రామ సభలు నిర్వహించారు. అయిటిపాముల గ్రామ సభలో ఎమ్మెల్యే వీరేశం పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జెల్లా ముత్తిలింగయ్య ఎంపీటీసీ యాదగిరి, మాజీ జెడ్పీటీసీ నర్సింహ్మా, తహసీల్దార్ స్వప్న, ఆర్ఐ కుమార్‌రెడ్డి, రెడ్డిపల్లి సాగర్, సర్పంచ్‌లు తదితరులున్నారు.

ప్రతీ కుటుంబానికి దరఖాస్తు అందాలి

నల్లగొండ రూరల్ : ప్రతీ కుటుంబానికి అభయహస్తం దరఖాస్తులు అందజేయాలని నల్లగొండ ఆర్డీఓ రవి అన్నారు. శనివారం మండలంలోని రెడ్డికాలనీలో దరఖాస్తుల స్వీకరణను ఆయన పరిశీలించి మాట్లాడారు. ఈ తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీఓ శ్రీనివాస్‌రెడ్డి, ఆర్ఐ అమర్‌నాథ్ రెడ్డి, ఎంపీఓ మాధవరెడ్డి లు దరఖాస్తులు పాల్గొన్నారు.

మునుగోడు : ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేసేందుకే ప్రజా పాలన కార్యక్రమం ప్రభుత్వం నిర్వహిస్తుందని జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ చైర్మన్ నారాబోయిన స్వరూపరాని రవి అన్నారు. ప్రజాపాలనలో భాగంగా శనివారం మండలంలోని చొల్లేడు గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆ గ్రామ సర్పంచ్ జనిగిల మహేశ్వరి, ఎంపీటీసీ వనం నిర్మలయాదయ్య, ఎంపీడీఓ కార్యాలయ సూపరింటెండెంట్ విజయ భాస్కర్ పాల్గొన్నారు.

దరఖాస్తులు ఉచితంగా అందించాలి

ఆరు గ్యారంటీ దరఖాస్తులను ఉచితంగా అందించాలని చండూరు ఆర్డీఓ దామోదర్ రావు సూచించారు. శనివారం ఆయన మండలంలోని చొల్లేడు గ్రామంలో నిర్వహించిన ప్రజాపాలన గ్రామ సభను ఆకస్మికంగా తనిఖీ చేశాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొందరు జిరాక్స్ పత్రాలను ఇచ్చి రూ.30వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయన్నారు. అదేవిధంగా ఎవరైన చదువురాని లబ్ధిదారుల వస్తే వారి దరఖాస్తులను హెల్ప్ లైన్ సిబ్బంది ఉచితంగా నింపాలని సూచించారు.

ప్రజాపాలనను సద్వినియోగం చేసుకోవాలి

కనగల్ : కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాసమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటుందని కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు గడ్డం అనూప్‌రెడ్డి అన్నారు. శనివారం గ్రామంలో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో ఎంపీడీఓ సోమసుందర్‌రెడ్డితో కలిసి ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పీఆర్ఏఈ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శులు ఖాసీం, సైదులు, రవి పాల్గొన్నారు.

కొనసాగుతున్న ప్రజాపాలన

మర్రిగూడ : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజాపాలనలో భాగంగా శనివారం అధికారులు మండలంలోని మేటిచందాపురం, సరంపేట, కొండూరు, తమ్మడపల్లి గ్రామాల్లో సభలు నిర్వహించి గ్రామస్తుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాసులు, ఎంపీడీఓ జె.వెంకటేశ్వర్‌రావు, డీటీ జూటూరు తారకరామన్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు పాల్గొన్నారు.

ఆందోళన వద్దు

చండూరు : ప్రజాపాలన కార్యక్రమంలో దరఖాస్తులు చేసుకునేందుకు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ఈనెల ఆరోతరగతి వరకు దరఖాస్తులు చేసుకునే సమయం ఉందని చండూరు ఆర్డీఓ దామోదర్ తెలిపారు. ఆయన శనివారం గట్టుప్పల్ మండల కేంద్రంలో గ్రామ సభను సందర్శించి మాట్లాడారు. మూడో రోజు చండూరు మండలం జోగిగూడెం, కమ్మగూడెం, పడమటి తాళ్ల, తాష్కానిగూడెం, గట్టుప్పల్ మండల కేంద్రంలో గ్రామ సభలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్లు, రవీందర్‌రెడ్డి లావణ్య , సర్పంచులు ఇడెం రోజా తదితరులు ఉన్నారు.

శాలిగౌరారం : ప్రజాపాలన అభయహస్తం ఆరుగ్యారంటీల అమలుకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల్లో చేపట్టిన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం శనివారం మూడో రోజుకు చేరుకుంది. ఈసందర్భంగా మండలంలోని రామాంజాపురం, పెర్కకొండారం, తిరుమలరాయునిగూడెం గ్రామాలలో ప్రజాపాలన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రామాంజాపురంలో ఎంపీడీఓ లక్ష్మయ్య, పెర్కకొండారంలో ఎంపీఓ సుధాకర్, తిరుమల రాయునిగూడెంలో తహసీల్దార్‌లు దరఖాస్తుదారుల నుండి ప్రజాపాలన దరఖాస్తులను స్వీకరించారు.



చండూరు : గట్టుప్పల్‌లో దరఖాస్తులను స్వీకరిస్తున్న ఆర్డీఓ దామోదర్ రావు



మునుగోడు : చొల్లేడులో మాట్లాడుతున్న స్వరూపరాణి



మర్రిగూడ : దరఖాస్తులను స్వీకరిస్తున్న అధికారులు

రేషన్ డీలర్ల నియామకానికి నోటిఫికేషన్

● దరఖాస్తులను ఆహ్వానించిన ఆర్డీఓ
● జనవరి 8వ తేదీ వరకు అవకాశం
● రాత పరీక్ష, ఇంటర్వ్యూల ద్వారా ఎంపిక

నల్లగొండ : నల్లగొండ రెవెన్యూ డివిజన్ పరిధిలో ఖాళీగా ఉన్న రేషన్ షాపుల డీలర్ల ఎంపికకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు శనివారం ఆర్డీఓ ఒక ప్రకటనలో తెలిపింది. ఆసక్తి ఉన్న వారు జనవరి 2 నుంచి 8వ తేదీ సాయంత్రం ఐదు గంటల వరకు నల్లగొండ ఆర్డీఓ కార్యాలయంలో రూ.250 రుసుం చెల్లించి దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు.

దరఖాస్తుకు అర్హతలు

- చౌక ధరల దుకాణాలను ప్రభుత్వం కేటాయించిన విలువ ప్రకారం ఆ రుసుము చెల్లించి సరుకులు గోదాం నుంచి తీసుకుని పంపిణీ చేసే ఆర్థిక స్థోమత ఉండాలి
- మంచి నడవడిక కలిగి ఉండటంతో పాటు క్రిమినల్ కేసులు, నిత్యావసర సరుకుల చట్టం కింద శిక్షపడి ఉండరాదు.
- మంచి ఆరోగ్యం కలిగి అంటువ్యాధులు కలిగి ఉండరాదు. ఎవరైతే దరఖాస్తు చేస్తారో డీలర్‌గా నియామకై న తరువాత వారే స్వయంగా దుకాణం నడపాలి.
- పదో తరగతి లేదా ఆపై విద్యార్హత కలిగి ఉండి, ఆ గ్రామ నివాసి, 18 సంవత్సరాల నుంచి 40 ఏళ్ల వయస్సు కలిగిన వారు అర్హులు
- నియామకమైన తరువాత కనీసం ఐదేళ్ల పాటు పని చేయాల్సి ఉంటుంది ప్రత్యక్షంగా పరోక్షంగా ఇతర వ్యాపారాలతో సంబంధం కలిగి ఉండరాదు.
- దరఖాస్తుదారులు ప్రజా పంపిణీ వ్యవస్థ అమలు చేస్తున్న అధికారులకు దగ్గర బంధువై ఉండరాదు.
- దరఖాస్తుదారుడు పంచాయతీ సర్పంచ్‌గా, ఎంపీటీసీ, జెడ్పీటీసీ, ఎంపీపీ, కౌన్సిలర్, మున్సిపల్ చైర్మన్ లాభదాయకమైన ఏ పదవిలో ఉండరాదు.
- ఏదైన పదవికి ఎంపికై తే డీలర్ షిప్ వదులుకోవాల్సి ఉంటుంది.

ఎంపిక ప్రక్రియ ఇలా..

ఈ నియామకానికి 80 మార్కులతో రాష్ట్రంలో అమలవుతున్న ప్రజా పంపిణీ వ్యవస్థపై రాత పరీక్ష ఉంటుంది. జనవరి 12న ఉదయం 11గంటలకు ఆర్డీఓ కార్యాలయంలో నిర్వహిస్తారు. హాల్‌టికెట్లు 11వ తేదీ ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పొందవచ్చును. రాత పరీక్షలో 32 మార్కులు వచ్చిన వారిలో 1:5 నిష్పత్తిలో ఇంటర్వ్యూలకు పిలిచి ఎక్కువ మార్కులు వచ్చిన వారిని జనవరి 17న ఇంటర్వూలు చేస్తారు. ఇంటర్వ్యూలో 20మార్కులు ఉంటాయి. డీలర్‌గా ఎంపికై తే ఆథరైజేన్ పొందేందుకు తగిన రుసుము చెల్లించి ఏడు రోజుల్లోగా అర్హత సాధించాలని కోరారు.

ఖాళీగా ఉన్న షాపులు, వాటి రిజర్వేషన్ల వివరాలు

మండలం	గ్రామం	రిజర్వేషన్	మండలం	గ్రామం	రిజర్వేషన్
చిట్యాల	వట్టిమర్తి	ఓసీ	నకిరేకల్	చందుపట్ల	ఓసీ
చిట్యాల	తాళ్లవెల్లెంల	బీసీ	నకిరేకల్	తాటికల్	ఎస్టీ
చిట్యాల	వేంబాయి	ఓసీ	నల్లగొండ	పానగల్	ఎస్టీ(ఉమెన్)
కనగల్	తుర్కపల్లి	జనరల్	నార్కట్‌పల్లి	చెరువుగట్టు	ఓసీ
కనగల్	లచ్చుగూడెం	బీసీ	శాలిగౌరారం	అంబారిపేట	బీసీ
కట్టంగూర్	ఈదులూరు	ఓసీ	శాలిగౌరారం	ఊట్కూర్	ఎస్సీ
కట్టంగూర్	నారగూడెం	బీసీ	శాలిగౌరారం	ఉప్పలంచ	బీసీ
కట్టంగూర్	పామనగుండ్ల	బీసీ	తిప్పర్తి	అనిసెట్టిదుప్పలపల్లి	బీసీ
కట్టంగూర్	ఎరసానిగూడెం	ఓసీ	తిప్పర్తి	రామలింగాలగూడెం	బీసీ
కేతేపల్లి	ఇనుపాముల	ఎస్సీ	తిప్పర్తి	రాజుపేట	బీసీ

పేద విద్యార్థులకు అండగా కస్తూరి ఫౌండేషన్

నల్లగొండ రూరల్ : పేద విద్యార్థులకు అండగా కస్తూరి ఫౌండేషన్ ఉంటుందని కస్తూరి ఫౌండేషన్ సభ్యులు నవీన్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని దోమలపల్లి, కొత్తపల్లి గ్రామాల్లోని హైస్కూల్‌లో ని విద్యార్థులకు స్టడీ మెటీరియల్‌ను అందజేసి మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలో చదువకునే విద్యార్థులకు తగిన సహకారాలు ఫౌండేషన్ ద్వారా అందజేసి వారికి తగిన తోడ్పాటు ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

స్టడీ మెటీరియల్ అందజేత

చండూరు : మండలం పరిధిలోని పుల్లెంల జెడ్పీహెచ్ఎస్‌లో పదో తరగతి విద్యార్థులకు వార్షిక పరీక్షల దృష్ట్యా కస్తూరి ఫౌండేషన్ చైర్మన్ శ్రీ చరణ్ సహకారంతో స్టడీ మెటీరియల్‌ను శనివారం ఆ ఫౌండేషన్ సభ్యులు అందజేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ సభ్యులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కస్తూరి ఫౌండేషన్ సభ్యులు పిన్నింటి నరేందర్ రెడ్డి, సమ్మిడి నవీన్ రెడ్డి , పెసర్ల హరీష్ , ఇరిగి , హెచ్ఎం రాపోలు లక్ష్మీనా రాయణ, పాల్గొన్నారు.



మునుగోడు : విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేస్తున్న కస్తూరి ఫౌండేషన్ సభ్యులు

మునుగోడు : మండలంలోని పలివెల, కొంపల్లి గ్రామాల్లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో విద్యను అభ్యసిస్తున్న పదోతరగతి విద్యార్థులకు కస్తూరి ఫౌండేషన్ సభ్యులు శనివారం స్టడీ మెటీరియల్ అందజేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ సభ్యులు సమ్మిడి నవీన్‌రెడ్డి, పిన్నింటి నరేందర్‌రెడ్డిలు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

లయన్స్‌క్లబ్ సేవలు ప్రశంసనీయం

నల్లగొండ టౌన్: జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆస్పత్రిలో మీల్స్ ఆన్ వీల్స్ కార్యక్రమం ద్వారా లయన్స్‌క్లబ్ ఉచితంగా రోగుల సహాయకులకు అల్పాహారాన్ని పంపిణీ చేయడం ప్రశంసనీయమని నల్లగొండ డీఎస్పీ మామిళ్ల శ్రీధర్‌రెడ్డి అన్నారు. శనివారం నల్లగొండలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో అల్పాహార పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఉచిత అల్పాహార పంపిణీకి తనవంతుగా సహకారం అందిస్తానన్నారు. 545 రోజులుగా అల్పాహారం అందజేయడం గొప్ప సేవా కార్యక్రమమన్నారు. ఈ కార్యక్రమంలో లయన్ గోలి అమరేందర్‌రెడ్డి, సతీష్‌కుమార్ కోడె, ప్రసాద్, గట్టుపల్లి అశోక్‌రెడ్డి, శ్రీనివాస్, రవీందర్‌రెడ్డి, పిచ్చయ్య, అశోక్, మందడి నర్సిరెడ్డి, సత్యనారాయణ, నీలంరెడ్డి, యాదస్‌కుమార్, రవికుమార్, సురేందర్, ఇందిరా తదితరులు పాల్గొన్నారు.



అల్పాహారం పంపిణీని ప్రారంభిస్తున్న డీఎస్పీ శ్రీధర్‌రెడ్డి

బదిలీలు, పదోన్నతులను కొనసాగించాలి

చండూరు : విద్యాశాఖలో ఆగిపోయిన బదిలీలు, పదోన్నతులు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కొనసాగించాలని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎడ్ల సైదులు డిమాండ్ చేశారు. శనివారం బంగారిగడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2023– 24 విద్యాసంవత్సరానికి సంబంధించి చండూరు, గట్టుప్పల్ మండలాలకు నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ముందుగా నూతన సంవత్సరం 2024 క్యాలెండర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. నూతన కార్యవర్గంలో చండూరు మండల అధ్యక్షుడిగా ఎండీ ఖైరుద్దీన్ ప్రధాన కార్యదర్శిగా నాంపలి సైదులు, ఉపాధ్యక్షులుగా శ్రీపతి యాదయ్య, నారిమల్ల ప్రభావతి, కోశాధికారిగా సుధాకర్ రెడ్డి, గట్టుప్పల్ మండలానికి అధ్యక్షులుగా బి పురుషోత్తం రాజు, ప్రధాన కార్యదర్శిగా దుర్గా నాగప్రసాద్, ఉపాధ్యక్షులుగా శివలీల, దస్తగిరి ఎన్నికయ్యారు. రెండు మండల శాఖలు రాబోవు కాలంలో ఉపాధ్యాయులకు అందుబాటులో ఉండి వారికి అవసరమైన సహకారం అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సీహెచ్ రామలింగయ్య, నరసింహ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



చండూరు : మాట్లాడుతున్న ఎడ్ల సైదులు

ఉద్యమకారులకు ఇంటి స్థలం ఇవ్వాలి

నల్లగొండ : మలిదశ ఉద్యమంలో పాల్గొని అనేక ఉద్యోగ అవకాశాలు కోల్పోయామని అది గమనించి కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టిన విధంగా ఉద్యమకారులకు 250 గజాల స్థలం ఇవ్వాలని మలిదశ తెలంగాణ ఉద్యమకారులు కోరారు. శనివారం ఎన్జీ కళాశాలలో తెలంగాణ ఉద్యమకారుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ సమావేశంలో మలిదశ ఉద్యమకారుల కమిటీ కన్వీనర్‌గా పెరిక జయరాజును ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో ఉద్యమకారులు మాతంగి అమర్, నలుగురు కిరణ్ కుమార్, వెంకటేశ్వర్లు, పరమేష్, ఎండీ ఖాసీం, వేణు, శీను, రాంబాబు, లింగస్వామి పాల్గొన్నారు.

స్వచ్ఛ భారత్ రిక్షాలు భద్రం

మునుగోడు : మండంలోని ఊకొండి గ్రామంలో చెత్త సేకరణకు ప్రభుత్వం అందించిన స్వచ్ఛభారత్ రిక్షాలను చెత్త కుప్పలోనుంచి తీసి శనివారం ఆ గ్రామ పంచాయతీ ఆవరణలో భద్రపరిచారు. 2012లో ఇచ్చిన రిక్షాలను వినియోగించకుండా వాటిని పక్కనే చెత్త కుప్పలో వేయడంతో శనివారం సాక్షి దినపత్రికలో స్వచ్ఛభారత్ రిక్షాలు చెత్తపాలు అనే మినీ కథనం ప్రచురితం అయింది. దీంతో చెత్త కుప్పలో ఉన్న రిక్షాలను సిబ్బంది చేత తీయించి శుభ్రపరచి పంచాయతీ ఆవరణలో భద్రపరిచారు.



పంచాయతీ ఆవరణలో భద్రపరిచిన రిక్షాలు

ఆకట్టుకున్న 'మాక్ అసెంబ్లీ'



మాక్ అసెంబ్లీలో స్పీకర్‌గా విధులు నిర్వహిస్తున్న విద్యార్థిని



మాక్ అసెంబ్లీలో ప్రతిపక్ష, అధికార పక్ష సభ్యులుగా వ్యవహరించిన విద్యార్థులు

చిట్యాల : పట్టణంలోని లోయోలా టెక్నో స్కూల్‌లో శనివారం నిర్వహించిన మాక్ అసెంబ్లీ కార్యక్రమం పలువురుని ఆకట్టుకుంది. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు అధికార పక్ష సీఎంగా, రాష్ట్ర మంత్రులుగా, శాసన సభ్యులుగా వ్యవహరించగా, మరికొందరు విద్యార్థులు ప్రతిపక్ష శాసన సభ్యులుగా విధులు నిర్వహించారు. సభలో శాసనసభ్యులుగా వ్యవహరిస్తున్న విద్యార్థులు పలు సమస్యలపై ప్రశ్నలను వేయగా, రాష్ట్ర మంత్రులుగా వ్యవహరించిన విద్యార్థులు సమాధానాలిచ్చారు. పలుమార్లు ఈ మాక్ అసెంబ్లీలో సైతం అధికార, ప్రతిపక్షాల సభ్యుల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. దీంతో స్పీకర్‌గా వ్యవహరించిన విద్యార్థిని కల్పించుకుని సభను అదుపులోకి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ స్కూల్ చైర్మన్ ఎస్ఎఫ్.సుందర్‌రాజ్, ప్రిన్సిపాల్ జమీరుద్దీన్ స్కూల్ డైరెక్టర్‌లు కిరణ్, వెంకన్న, శ్రవణ్, ఉపాధ్యాయులు జానకి, లక్ష్మీ, మధు, ఉష, సాలెహా, రాణి పాల్గొన్నారు.

టాలెంట్ టెస్ట్‌లో విద్యార్థుల ప్రతిభ

రామగిరి(నల్లగొండ): రామానుజమ్ మాథ్స్ ఒలింపియాడ్ టాలెంట్ టెస్ట్‌లో నల్లగొండ పట్టణంలోని ఓక్ ట్రీ పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. నాలుగో తరగతికి చెందిన ఎం. చేతన్ రామ్, ఆరో తర గతికి చెందిన వి.సాయిరామ్, ఏడో తరగతి పి.వివేచన్, ఎనిమిదో తరగతి సీహెచ్. అనిరుథ్‌రెడ్డి, తొమ్మిదో తరగతి పి. సుహాస్ జిల్లా స్థాయిలో మొదటి ర్యాంకు సాధించినట్లు పాఠశాల చైర్మన్ గింజల నరేందర్‌రెడ్డి తెలిపారు. విద్యార్థులను పాఠశాల చైర్మన్ గింజల నరేందర్‌రెడ్డి, డైరెక్టర్ మంగారెడ్డిలు అభినిందించారు.

నకిరేకల్ : పశ్చిమగోదావరి జిల్లా రామచంద్రపురంలో నిర్వహించిన రామానుజన్ ఫైనల్ టెస్ట్‌లో నకిరేకల్‌లోని ఎస్‌పీఆర్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభన కనబర్చారని ఆ పాఠశాల కరస్పాండెంట్ బి. కన్నయ్య గౌడ్ శనివారం తెలిపారు. ఎ. హర్షిత టీ.అక్షయ్‌కుమార్ విద్యార్థులు జిల్లా స్థాయిలో ప్రథమ ర్యాంకులు సాధించారు. డి.శ్రీయ, రిషిహసన్ కార్తీక్, ఖ్యాతీ లు జిల్లా స్థాయిలో షీల్డ్‌లు సాధించారని వివరించారు. శ్రీహన్‌కుషాల్ వర్షిక, మెహజాబీన్ , నబీహనాజ్ , రిషిత, చైతన్యదీప్తి, అనిల్ చంద్ర , రమశ్రీ లు ప్రశాంస ప్రతాలు సాధించారని తెలిపారు. చైర్మన్ కరుణాకర్‌రెడ్డి, విజనరీ శ్రీపతిరెడ్డి, సుందరిశివ రా మ కృష్ణలు అభినందించారు.

కాంట్రాక్టు ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

కనగల్ : తెలంగాణ సమగ్ర శిక్షా కార్యక్రమంలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని ఆ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు తిరందాసు సంతోష్‌కుమార్ కోరారు. శనివారం మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీ మేరకు కనీస వేతన పే స్కేల్, ఉద్యోగాల క్రమబద్ధీకరణ చేయాలని డిమాండ్ చేశారు. 15 ఏళ్లుగా సమగ్ర శిక్షాలో వివిధ హోదాల్లో పని చేస్తున్నప్పటికీ బీఆర్ఎస్ ప్రభుత్వం కాంట్రాక్టు ఉద్యోగులను మోసం చేసిందన్నారు. వారిని గద్దె దింపేందుకు కాంట్రాక్టు ఉద్యోగులందరూ మూకుమ్మడిగా ఓట్లు వేసి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకువచ్చారన్నారు. రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ముందే సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమరంలో సమగ్ర శిక్షా ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

ఆధార్ కోసం బారులు

ప్రజాపాలన దరఖాస్తుల సందర్భంగా ఆధార్‌లో చిన్నారుల నమోదు చేయడంతో పాటు అప్‌డేట్ కోసం ఆధార్ నమోదు కేంద్రాల వద్ద, మీసేవ కేంద్రాల వద్ద ప్రజలు బారులుదీరారు. చంటి పిల్లలను తీసుకొచ్చిన తల్లిదండ్రులు గంటల తరబడి క్యూలో నిలబడి అక్కడే చిన్నారులకు అన్నం తినిపిస్తూ కనిపించారు. వృద్ధులను ఇతరుల సాయంతో కేంద్రాల వద్దకు వచ్చి పడిగాపులు కాశారు. -సాక్షి ఫొటో గ్రాఫర్, నల్లగొండ



డీఈఓ కార్యాలయం వద్ద ఉన్న ఆధార్ నమోదు కేంద్రం వద్ద బారులుదీరిన ప్రజలు